తెలంగాణ
# ప్రజావారధి
ప్రతి అడుగు నిజం వైపు
www.telanganaprajavaradhi.com
తెలుగు దినపత్రిక



హైదరాబాద్ సోమవారం 29 - 06 - 2026 ఎడిటర్ : యాదగిరి అవిశెట్టి పేజిలు : 4

## మోత్కూర్‌లో రాజ్యాధికార సమరభేరి పోస్టర్ ఆవిష్కరణ

ప్రజావారధి/మోత్కూరు

భువనగిరిలో జూలై 5న నిర్వహించనున్న రాజ్యాధికార సమరభేరి సభను విజయవంతం చేయాలని కోరుతూ ఆదివారం మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టే జానయ్య యాదవ్ ఆధ్వర్యంలో సమరభేరి సభ వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జానయ్య మాట్లాడుతూ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు భారీ సంఖ్యలో తరలివచ్చి రాజ్యాధికార సమరభేరిని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ బందారపు నర్సయ్య గౌడ్, ఉపాధ్యక్షుడు ఎల్లబోయిన ఓదేల్ యాదవ్, మహిళా అధ్యక్షురాలు పటేల్ వనజ, కార్యదర్శి కొమ్మ్మల ప్రవీణ్ రాజ్, బత్తిని మీనా, చింతకింది ఉషారాణి, పసల రోజారాణి, మోత్కూరు, అడ్డగూడూరు మండలాల అధ్యక్షులు శివార్ల శ్రీనివాస్ యాదవ్, డప్పు యాదగిరి, జిల్లా నాయకులు కలిమెల నర్సయ్య, మేడబోయిన యాదగిరి, గొలుసుల శ్రీను, రఘువర్ధన్, ఎలిమినేటి బుచ్చయ్య, నామాల నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు.



## పోలియో మహమ్మారి నుంచి పిల్లలను కాపాడాలి

ప్రజావారధి/మోత్కూరు

పోలియో మహమ్మారి నుంచి పిల్లలను కాపాడాలని, తల్లిదండ్రులు పిల్లల భవిష్యత్ కోసం ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయించాలని మోత్కూరు మున్సిపల్ వైస్ చైర్మన్ పల్లెర్ల వెంకన్న, 12వ వార్డు కౌన్సిలర్ మెంట రమణనగేష్ కోరారు. పల్స్ పోలియో కార్యక్రమం సందర్భంగా ఆదివారం మున్సిపల్ కేంద్రంలోని 12వ వార్డు గాంధీనగర్‌లో ఏర్పాటు చేసిన పోలియో చుక్కల కేంద్రంలో చిన్నారులకు వారు పోలియో చుక్కలు వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు పోలియో చుక్కలే పిల్లల బంగారు భవిష్యత్‌ను కాపాడతాయన్నారు. ప్రభుత్వం చేపడుతున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### 12వ వార్డులో పల్స్ పోలియో కార్యక్రమం



తెలంగాణ ప్రజావారధి
ప్రతి అడుగు నిజం వైపు
www.telanganaprajavaradhi.com
తెలుగు దినపత్రిక
సోమవారం
జనరల్ న్యూస్
29 - 06 - 2026




# ఘనంగా మిత్ర యూత్ 27వ వార్షికోత్సవం

## ❑ నూతన కమిటీని ఎన్నుకున్న సభ్యులు

ప్రజావారధి/మోత్కూరు
మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని మిత్ర యూత్ 27వ వార్షికోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యూత్ ద్వారా నిర్వహించిన కార్యక్రమాలను వివరించి సేవలందించిన సభ్యులను సన్మానించారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా బత్తిని శ్రీశైలం, ఉపాధ్యక్షునిగా తాడూరు నరేందర్, ప్రధాన కార్యదర్శిగా పయ్యాంల శ్రీను, కోశాధికారిగా ఏల నగేష్, సహాయ కార్యదర్శులుగా బుర్ర రవి, మోత్కూరు ప్రదీప్‌శర్మ, కట్టెకోల మహేష్, ప్రచార కార్యదర్శులుగా ఎడ్ల నాగరాజు, ఇక్కిరి నాగరాజు, కార్యవర్గ సభ్యులుగా పురుగుల వెంకన్న, కనుకు సత్యం, పిట్టల బాలయ్య, గుండు ఆంజనేయులు, జెల్ది శ్రీను, కొయ్యలకారి వెంకన్న, గొడిశాల శ్రీను, ఎరుకల నర్సయ్య, వాసం ప్రసాద్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారులు మాజీ కౌన్సిలర్ పురుగుల వెంకన్న, మున్సిపల్ వైస్ చైర్మన్ పల్లెర్ల వెంకన్న, మార్కెట్ డైరెక్టర్ పన్నాల శ్రీనివాస్ రెడ్డి, యూత్ సభ్యులు కొంతం మల్లేష్, కొయ్యలకారి నవీన్, జంగ సతీష్, పోతరబోయిన నగేష్, శంకర్, బైరు వెంకన్న, షబ్బీర్, కనుకు రాజు, పాండు, వెంకన్న, ఎడ్ల భీముడు, సతీష్, ఉపేంద్రాచారి, అనిల్, శివమల్లేష్, శేఖర్, నర్సింహ, సీతయ్య తదితరులు పాల్గొన్నారు.

# పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దాం

ప్రజావారధి/మోత్కూరు
పోలియో రహిత సమాజ నిర్మాణంలో ప్రజలంతా భాగస్వాములు కావాలని దాచారం సర్పంచ్ కర్నె జ్యోతివీరేశం కోరారు. పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా ఆదివారం మండలంలోని దాచారం గ్రామంలో వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో గ్రామపంచా యతీ వద్ద ఏర్పాటు చేసిన పోలియో చుక్కల కేంద్రంలో చిన్నారులకు ఆమె పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 0-5 ఏళ్లలోపు చిన్నారులందరికీ తల్లిదండ్రులు విధిగా పోలియో చుక్కలు వేయించాలని, పిల్లల బంగారు భవిష్యత్‌కు




రెండు పోలియో చుక్కలే బాటలు వేస్తాయన్నారు. ఎలాంటి అపోహలు లేకుండా గ్రామంలో ఐదేళ్లలోపు పిల్లల తల్లిదండ్రులంతా విధిగా పోలియో చుక్కలు వేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## అక్కడ ఓడగొట్టారు

## ఇక్కడ గెలిచినా..




- నేటికీ భర్తీ కాని మున్సిపల్ కోఆప్షన్ పదవులు
- రూ.15 కోట్ల నిధులపైనా అదే పేచీ
- కాంగ్రెస్ మండల, పట్టణ అధ్యక్ష పదవులూ కొలిక్కిరాని వైనం

# ఎమ్మెల్యే మాట వింటలేరు

### ఎమ్మెల్యే సామేల్, కౌన్సిలర్ల మధ్య కుదరని సయోధ్య

ప్రజావారధి/మోత్కూరు

తుంగతుర్తి నియోజకవర్గంలో తిరుమలగిరి, మోత్కూరు రెండు మున్సిపాలిటీలు ఉండగా, మున్సిపల్ ఎన్నికల్లో తిరుమలగిరిలో కాంగ్రెస్ ఓడిపోగా, మోత్కూరు మున్సిపాలిటీలో కాంగ్రెస్ గెలిచినప్పటికీ కాంగ్రెస్ కౌన్సిలర్లు ఎమ్మెల్యే మందుల సామేల్ మాట వినడం లేదు. ఎమ్మెల్యే సామేల్, భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి వర్గంగా ఉన్న కాంగ్రెస్ కౌన్సిలర్లు... ఎమ్మెల్యే సామేల్ ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని ఆయన చేసిన నిర్ణయాలకు కౌన్సిలర్లు 'నో' చెప్తున్నారు. తమకున్న అవకాశాలను వినియోగించుకుని మున్సిపల్ కౌన్సిల్ తీర్మానాలతో చెక్ పెడుతున్నారు. దీంతో ఎమ్మెల్యే సామేల్, కాంగ్రెస్ కౌన్సిలర్ల మధ్య ఏమాత్రం సయోధ్య కుదరడం లేదంటున్నారు.

### నేటికీ భర్తీ కాని మున్సిపల్ కోఆప్షన్ పదవులు

ఎమ్మెల్యే సామేల్, కాంగ్రెస్ కౌన్సిలర్ల మధ్య నడుస్తున్న అంతర్గత పోరుతో మున్సిపల్ కోఆప్షన్ పదవులు నేటికీ భర్తీ కాలేదు. రాష్ట్రంలోని మున్సిపాలిటీల్లో కోఆప్షన్ మెంబర్ల పదవులు భర్తీ అయినప్పటికీ ఇక్కడ మాత్రం భర్తీ కాని పరిస్థితి. మున్సిపల్ ఎన్నికలు జరిగి ఫిబ్రవరిలో పాలకవర్గం కొలువుదీరగా, 60 రోజుల్లో మున్సిపల్ కోఆప్షన్ పదవులను భర్తీ చేయాల్సి ఉంది. నాలుగు కోఆప్షన్ పదవుల విషయంలో ఎమ్మెల్యే, కాంగ్రెస్ కౌన్సిలర్ల మధ్య ఏకాభిప్రాయం కుదరకపోవడం, ఎమ్మెల్యే చెప్పిన వారికి పదవులు ఇచ్చేందుకు కాంగ్రెస్ కౌన్సిలర్లు నో చెప్పడంతో నాలుగు నెలలవుతున్నా ఆ పదవులు నేటికీ భర్తీ కావడం లేదు. కోఆప్షన్ మెంబర్ల ఎన్నిక కోసం ఇప్పటికే రెండు మీటింగులు జరిగినా ఎన్నుకోకపోవడంతో ఇక చివరి మూడో మీటింగ్ మాత్రమే మిగిలి ఉంది. చివరి మీటింగులో కోరం ఉన్నా..లేకున్నా కోఆప్షన్ మెంబర్లను ఎన్నుకుని తీరాల్సి ఉంది. చివరి మీటింగ్ వరకైనా ఎమ్మెల్యే, కాంగ్రెస్ కౌన్సిలర్ల మధ్య ఏకాభిప్రాయం కుదురుతుందా..లేక పుణ్యకాలం కాస్తా ముగిసే దాక ఆ పదవులను అలానే పెండింగ్‌లో పెడతారా అన్న చర్చ జరుగుతున్నది.

### రూ.15 కోట్ల నిధులపైనా అదే పేచీ

మున్సిపల్ ఎన్నికలకు ముందు రాష్ట్ర ప్రభుత్వం మున్సిపాలిటీలకు నిధులు మంజూరు చేయగా అందులో భాగంగా మోత్కూరు మున్సిపాలిటీకి రూ.15 కోట్ల నిధులు మంజూరయ్యాయి. ఆ నిధులను దృష్టిలో పెట్టుకునే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థులు తమను గెలిపిస్తే వార్డుల్లో అభివృద్ధి పనులు చేపడతామని ప్రజలకు హామీలిచ్చారు. కానీ అప్పటికే రూ.15 కోట్ల నిధులకు సంబంధించి పనులను ప్రతిపాదించి సింగిల్ టెండర్‌తో ఎమ్మెల్యే సామేల్‌కు దగ్గరగా ఉండే వ్యక్తి కాంట్రాక్ట్ దక్కించుకున్నారని, తమకు సంబంధం లేకుండా ప్రతిపాదించిన పనులకు కౌన్సిల్‌లో తీర్మానం చేసి ఎలా ఆమోదం తెలుపుతామంటూ కాంగ్రెస్ కౌన్సిలర్లు ఆరుగురు, బీఆర్ఎస్ కౌన్సిలర్లు ముగ్గురు మెజార్టీ 9 మంది రూ.15 కోట్ల పనులను క్యాన్సిల్ చేస్తూ చేసిన తీర్మానంపై సంతకాలు చేశారు. దీంతో ఎమ్మెల్యే సామేల్, కౌన్సిలర్ల మధ్య పంచాది మరింతగా ముదిరింది. ఆ నిధులపై ఇటు ఎమ్మెల్యే, అటు కౌన్సిలర్లు పంతం విడవకపోవడంతో నేటికీ ఆ నిధులకు సంబంధించి రీటెండర్ కావడం లేదు.

### కొలిక్కిరాని పార్టీ పదవులు

పార్టీ పదవులపైనా ఎమ్మెల్యే సామేల్, నాయకుల మధ్య ఏకాభిప్రాయం కుదరకపోవడంతో ఆ పదవులపైనా అదే పంచాది నడుస్తోంది. కాంగ్రెస్ మోత్కూరు మండల, పట్టణ అధ్యక్ష పదవులను భర్తీ చేయాల్సి ఉండగా ఎమ్మెల్యే, ఎంపీ వర్గాల నాయకులు ఆ పదవుల కోసం తీవ్రంగా పోటీ పడుతున్నారు. మండల అధ్యక్షునిగా రాచకొండ బాలరాజు, పట్టణ అధ్యక్షునిగా బద్దం నాగార్జునరెడ్డి పేర్లను ఎమ్మెల్యే సామేల్ ప్రతిపాదించగా, ఎంపీ వర్గం నుంచి మండల అధ్యక్షునిగా తండ సత్తయ్య, పట్టణ అధ్యక్షునిగా కారుపోతుల వెంకన్నలకు ఇవ్వాలని నాయకులు పట్టుబడుతున్నారు. దీంతో ఆ పదవులు కూడా భర్తీ కాక అలానే పెండింగ్‌లో ఉన్నాయి. పార్టీ అధికారంలోకి వచ్చి 30 నెలలవుతున్నా పార్టీలో గుర్తింపు లేదని, ఎలాంటి పనులూ లేవని కాంగ్రెస్ కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు సన్నిహితుల వద్ద అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు.

తెలంగాణ ప్రజావారధి
ప్రతి అడుగు నిజం వైపు
www.telanganaprajavaradhi.com
తెలుగు దినపత్రిక
29 - 06 - 2026

# నిండు జీవితానికి రెండు చుక్కలు





ప్రజావారధి/మోత్కూరు

చిన్నారుల నిండు జీవితానికి, బంగారు భవిష్యత్ కోసం తల్లిదండ్రులు పోలియో చుక్కలు వేయించాలని మున్సిపల్ చైర్మన్ గడ్డం స్వప్నసోమనర్సయ్య, వైస్ చైర్మన్ పల్లెర్ల వెంకన్న అన్నారు. పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా ఆదివారం మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వారు చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలియో రహిత సమాజాన్ని నిర్మించడంలో ప్రజలంతా భాగస్వాములు కావాలన్నారు. 0-5 సంవత్సరాలలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించాలని కోరారు. మోత్కూరు పీహెచ్‌సీ పరిధిలో 1647 మంది పిల్లలకు పోలియో చుక్కలు వేయాలని లక్ష్యం పెట్టుకోగా 22 బూత్‌లు ఏర్పాటు చేసి 1510 మంది పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. స్థానిక బస్టాండ్‌లో ట్రాన్సిట్ పాయింట్ ఏర్పాటు చేసి ఇతర మండలాలకు చెందిన 57 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పన్నాల శ్రీవిద్యశ్రీనివాస్‌రెడ్డి, డాక్టర్ నిరోషా, సూపర్‌వైజర్లు యాకయ్య, ఊర్మిళ, సిబ్బంది నల్ల మధు, స్వాతి, పి.వెంకన్న, సైదమ్మ, రహింబీ తదితరులు పాల్గొన్నారు.

# పోలియో మహమ్మారిని తరిమికొడదాం



ప్రజావారధి/మోత్కూరు

పిల్లలు పోలియో భారిన పడకుండా విధిగా పోలియో చుక్కలు వేయించి పోలియో మహమ్మారిని తరిమికొడదామని పనకబండ సర్పంచ్ లోతుకుంట రేణుకఅనిల్ అన్నారు. మోత్కూరు మండలం పనకబండ గ్రామంలో ఆదివారం గ్రామపంచాయతీ వద్ద ఏర్పాటు చేసిన పోలియో చుక్కల కేంద్రంలో ఆమె చిన్నారులకు పోలియో చుక్కలు వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రెండు పోలియో చుక్కలే చిన్నారుల బంగారు భవిష్యత్‌కు బాటలు వేస్తాయన్నారు. 0-5 సంవత్సరాలలోపు పిల్లలందరికీ తల్లిదండ్రులు విధిగా పోలియో చుక్కలు వేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రాధారపు మల్లేష్, వైద్య సిబ్బంది, ఆశావర్కర్లు పాల్గొన్నారు.